
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం 21 జనవరి 2025


# రాయికోడ్ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

## : రాష్ట వైద్య ఆరోగ్య సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




మిగతా 4లో

# కుల వృత్తులు వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే సంజీవ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి నివాసంలో సోమవారం ఎస్పైడిబిఐ, ఏపీ ఎంఏఎస్, కెవిఐసి, సహకారంతో నారాయణఖేడ్ బ్లాక్ లో కుమ్మరి కళాకారులను గుర్తించి వారికి నూతన పద్దతిలో లాభసాటిగా ఉండేటట్లు శిక్షణ మరియు పనిముట్లు మరియు సర్టిఫికెట్ లను 20 యూనిట్లు నారాయణఖేడ్ నియోజకవర్గంనికి రాగ అందులో మొదటగా సంజీవన్ రావు పెట్ గ్రామానికి 10 మంది లబ్ధిదారులు మరియు నిజాంపెట్ గ్రామానికి 10 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి పనిముట్లు సర్టిఫికెట్లు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పి.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ ఎంపిటిసి లింగా రెడ్డి రాధ కిషన్ సెట్, రాజు,శంకర్ మరియు కుమ్మరి సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ వెరిఫికేషన్ రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్

## గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...టేక్మాల్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వ్యవసాయ యోగ్యం గాని భూములను సందర్శించిన కలెక్టర్, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపినించి తుది జాభితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రికి సన్మానం చేసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాయికోడ్ లో సోమవారం నాడు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



- గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ

- గ్రామ/వార్డు సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో

# పల్లెలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట, మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో చందాపూర్ 10 లక్షలు ,ఎల్లారెడ్డిపేట 10 లక్షలు, పెద్ద మాసాన్ పల్లి 15 లక్షలు,బండారుపల్లి 10 లక్షలు, ఘనపూర్ 10 లక్షలు, జెప్తిలింగారెడ్డిపల్లి 12 లక్షలు మొత్తం 67 లక్షల %చీ=+ూ% నిధులతో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . సీసీ రోడ్లు పనులను సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజవర్గలోని సీసీ రోడ్డు లేని పల్లెలుగా తీర్చి దిదడమే లక్ష్యం అని తెలియజేశారు.. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,అక్కం స్వామి ,%ూాజూ% డైరెక్టర్ జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, గాంధారి నరేందర్ రెడ్డి,గంట రవీందర్,మాజీ సర్పంచ్ సిలివేరి రాంరెడ్డి,గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలు పంపిణీ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఈసభ్య సమాజంలో సభ్యుల సహకారం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని స్థానిక ఎంఈఓ బచ్చలి సత్తయ్య,కొండపాక ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి పరిధిలోని మెదినిపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సోమవారం స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఎంఈఓలు,బచ్చలి సత్తయ్య,శ్రీనివాస్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలో అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ఉపాధ్యాయుడు తిరుమల వెంకటరమణ వారి తండ్రి జ్ఞాపకార్థంగా,విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్లు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈసమాజంలో సభ్యుల సహకారం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.గ్రామంలో యువత,తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి,పాల సంతోష్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటాం



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్దా మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామంలో సోమవారం యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షులు సచిన్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీకేఆర్ 25వ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను మరియు ప్రైజ్ మనీ అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే

### పీకేఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు

### బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే



విజేతలుగా నిలిచిన కరస్ గుత్తి గ్రామ వీరా హనుమాన్ టీం విజేతలకు మొదటి బహుమతిగా 21,000 వేల, రెండవ బహుమతి 11,000 వేల రూ, బహుమతిగా అందజేశారు ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటాం అలానే క్రీడల వలన చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని ఎమ్మెల్యే అన్నారు మరియు గెలుపోటములు సహజం అని గెలిచాం అని ఆనందపడోద్దు ఓడిపోయం అని బాధ పడొద్దు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఇలాంటి మంచి టోర్నమెంట్ నీ నిర్వహించిన నిర్వహకులకు ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో వారి వెంట గంగా రెడ్డి,నాగేందర్ రావ్ పాటిల్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ సోపన్ రావు, మాజీ సర్పంచులు గుండె రావు పాటిల్,అనిల్ పాటిల్ న్యాయవాది సంగాన్న నారాయణన్ జాదవ్,జీవన్ రాథోడ్ విజేందర్ రెడ్డి, వీర రెడ్డి, అంబ్రేష్,దత్తు మెత్రి,సంగప్ప, రాఘు, బాలాజీ,పెద్ద ఎత్తున యువకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదులో అశోక్ గుప్తా టాప్

తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలంగాణ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో సభ్యత్వ కార్యక్రమాల నమోదు జోరుగా కొనసాగుతోంది. అందులో తూప్రాన్ పట్టడానికి చెందిన ఉప్పల అశోక్ గుప్త ఉమ్మడి మెదక్ జిల్లాలోని అత్యధిక సభ్యత నమోదు చేయించిలో టాప్ రేంజ్ లో కొనసాగుతున్నారు. టిడిపిలో క్రియాశీల సభ్యులుగా ఉన్న ప్రతి నాయకుడు సుమారు 100 సభ్యత్వాలు టార్గెట్ చేయాల్సి ఉండగా, తూప్రాన్ పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ జిల్లా నాయకులు ఉప్పల అశోక్ గుప్తా 300 పైసలకు సభ్యత్వాలు చేసి గుడ్ మార్నింగ్ మెదక్ జిల్లాలోనే రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఉప్పల అశోక్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ ఎంతో బిజీ షెడ్యూల్లో ఉన్నప్పటికీ, త్వరలోనే 500 సభ్యత్వాల నమోదును పూర్తిచేసి 1000 సభ్యత్వాల దిశగా ముందుకు సాగనున్నట్లు వివరించారు. సభ్యత్వాల నమోదు వల్ల రూపాయల 5 లక్షల బీమా సౌకర్యంతో పాటు, పలు సదుపాయాలు కల్పించనునట్టు వివరించారు. ఉ



మ్మడి మెదక్ జిల్లాలోనే అత్యధిక సభ్యత్వాల నమోదు చేయించిన అశోక్ గుప్తాకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండే కాకుండా అధిష్టానం నుండి కూడా ప్రశంసల వర్షం కురుస్తోంది.

## నేడు నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గ్రామాలలో నేటి నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని డిపిఓ దేవకి దేవి అన్నారు. మండలంలోని ధర్మారం మద్దూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను సోమవారం డిపిఓ దేవకి దేవి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. నేడు జరిగే గ్రామసభలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీ ఓ వీర రాజు, పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు రానివారు ఆందోళన చెందొద్దు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య



కోహెడ మేజర్ న్యూస్ : రేషన్ కార్డులు రానివారు ఆందోళన చెందవద్దని బీ బీ బీ సో వ ం వా ర ం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో రేషన్ కార్డు దరఖాస్తులు తీసుకుంటూ అర్హులైన వారికి కచ్చితంగా రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని ే ఎ ంా ్ క నా ్ర ం ా . గ్రా మ ప ంచా య ుతీ ల కు పంపింది తుది జాబితా కాదన్నారు. రేషన్ కార్డ్ జారి పై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారని రేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియని స్పష్టం చేశారన్నారు రేషన్ కార్డు రానివారు తమ గ్రామాలలో జరిగే గ్రామసభలలో కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ప్రాథమికోన్నత పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ




మద్దూరు/మేజర్ న్యూస్ : మండలంలోని బెక్కల్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెక్కల్ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ నల్లగొప్పుల రాములు పదివేల రూపాయల విలువ చేసే మైక్ సెట్ ను సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం మైక్ సెట్ అందజేసిన నలగొప్పుల రాములను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, మాజీ సర్పంచ్ కంకణాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గుండె చంద్రయ్య, బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడి చెల్మి రాములు, నాయకులు ఆరే జగన్, వద్దు ల సుదర్శన్, గుండె బాబు, ఎర్ర సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో రాష్ట్రస్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలు
## - ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి.రాజు




రామచంద్రాపురం మేజర్ న్యూస్: ప్రభుత్వం పెద్ద మనస్సు చేసుకోని ఆర్చరీ క్రీడాకారులకు ప్రోత్సహం అందిస్తే, ఒలింపిక్ పతకం సాధిస్తామని తెలంగాణా ఆర్చరీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఒలింపిక్ పతకాలే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో త్వరలో ఆర్చరీ అకాడమీ నెలకొల్పుతున్నట్లు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రతినిధి, సంగారెడ్డి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆదివారం కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి నాలుగవ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అర్చరీ చాంపియన్ షిప్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి.రాజు ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఒలింపిక్ క్రీడల్లో పతకాలు సాధించేందుకు రూపొందించిన ఎనిమిది ప్రాధాన్యత క్రీడల జాబితాలో ఆర్చరీని చేర్చటం హర్షణీయం అన్నారు. వచ్చే నెల ఫిబ్రవరిలో జరిగే జాతీయస్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ఈ పోటీల ద్వారా ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఏర్పడా నాటి నుండీ ప్రభుత్వం నుండీ అనుకున్న స్థాయిలో ఆదరణ లభించక పోయిన, రాష్ట్రం తరపున చికిత, పూర్ణచందర్ అనే వం- ్తమాన క్రీడాకారుల ఇద్దరు జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ఈ ఇద్దరు క్రీడాకారులు రానున్న రోజుల్లో పతకాల పంట పండించడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తమ పిల్లలు క్రీడల్లో రాణించాలని ఆని అనుకునే తల్లితండ్రులు ఆర్చరీని గనుక ఎంచుకుంటే క్రీడా రంగంలో పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుందని గ్రహించాలన్నారు. తెలంగాణ ఆర్చరీ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేందుకు మౌలిక సదుపాయాలను కల్పించి త్వరలో అకాడమీ నీ ప్రారంభిస్తామని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రతినిధి పవన్ కళ్యాణ్ తెలియజేశారు. క్రీడాకారులకు శిక్షణ తోపాటు, శారీరిక, మానసిక దృఢత్వం సాధించేందుకు ఈ అకాడమీ నెలకొల్పుతున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. రానున్న కాలంలో జాతీయస్థాయిలో తెలంగాణను ఆర్చరీలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆర్చరీలో తెలంగాణ క్రీడాకారులు ఒలంపిక్ పతకాలు సాధించాలనే పట్టుదలతో రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో చదువుకునే విద్యార్థులు ఆర్చరీ క్రీడను స్పోర్ట్స్ ప్రొఫెషన్ గా ఎంచుకుంటే వారి ఫీజ్ లో 50 శాతం రాయితీ కల్పిస్తామని పవణ్ కళ్యాణ్ వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి, తనను సంగారెడ్డి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, కోశాధికారి సత్యప్రసాద్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు అధిపతి భీమ్ సేన్, ఉప అధిపతి ప్రణయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఏజీఎం రవి పాల్గొని ప్రతిభ చూపిన అర్చరీలను అభినందించారు.

## స్నేహితులను మరచిపోని తోటి స్నేహితులు



రామాయంపేట మేజర్ న్యూస్: క్రికెట్లో గెలుపొందిన డబ్బులతో స్నేహితుల పేరిట విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ. స్నేహమంటే కేవలం బిందు వినోదాలకే కాకుండా తాము చేసిన స్నేహం ఎల్లప్పుడూ గుర్తుండాలని యువకులు గుర్తు చేసుకున్నారు. మరణించిన వారి స్నేహితులను మర్చిపోకుండా ఉండడానికి వారి పేరిట విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ స్నేహాన్ని చాటుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే.... రామయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన యువకులు ఇటీవలే గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన క్రికెట్ పోటీల్లో తమ స్నేహితులు మరణించిన దండు బాబు, కుస్తీ స్వామి పేరిట బిఎస్ టీమ్గా ఏర్పడి క్రికెట్లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో రన్నర్ గా నిలవడంతో నిర్వాహకులు ఆ టీంకు 5000 రూపాయలు బహుమతి అందజేయడం జరిగింది. అయితే ఆ డబ్బులను వృధా చేయకుండా టీం సభ్యులు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల తో పాటు, అంగన్వాడి, తండాలోని అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు తమ స్నేహితుల పేరుట ్ఞపకం అందజేయడం జరిగింది. అంతేకాకుండా గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో విద్యుత్కు సంబంధించిన అవసరాలను తాము బరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. యువకులు చేసిన పనికి గ్రామస్తులతో పాటు, వారి తల్లిదండ్రులు ఎంతో అభినందించడం జరిగింది.

### మాల మహానాడు నేత పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముండ్రాతి కృష్ణ మాదిగ పిర్యాదు




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పైన భౌతికంగా వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా అసభ్యకరంగా మాట్లాడరని మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలని సోమవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ కుకునూరుపల్లి మండల నాయకులతో కలిసి పిర్యాదు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముండ్రాతి కృష్ణమాదిగ,జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులుమాదిగ,అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్ మాదిగ,మండల ఉపాధ్యక్షులు చిన్న రాజిగారి కిషన్ లు మాట్లాడుతూ,మందకృష్ణ మాదిగ పైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులలాగా మాల మహానాడు నాయకుడు మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని,ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈ దేశం నుండి బహిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను,మేధావులను,ప్రజాస్వామ్య వాదులను తప్పుబడుతూ మాట్లాడడంపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది.ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇలా రెచ్చగొడుతూ ఉన్మాదంతో మాట్లాడే వారిని సభ్య సమాజం గమనిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో.ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చిన్నారాజిగారి కిషన్,సీనియర్ నేత చిన్నారాజీగారి మధు,ప్రధాన కార్యదర్శులు సోమి కార్నకర్, ఏలేశ్వరం నాగరాజు,కార్యదర్శి లింగాల రాజు,మండల కమిటీ నాయకులు అజయ్,కనకరాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్న జాతరలో పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లన్న స్వామి వారి కళ్యాణం, జాతర మహోత్సవంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, నాయకోటి రాజేష్, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, శెట్టి శివరాజ్, జనార్ధన్, బొల్లారం కౌన్సిలర్ బీరప్ప యాదవ్, మండల స్థాయి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ కన్స్యూమర్స్ రైట్స్ సంస్థ
### జిల్లా వైస్ చైర్మన్ గా గొల్లగూడ శారద




జిన్నారం మేజర్ న్యూస్:వరల్డ్ కన్స్యూమర్స్ రైట్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మాసు శ్రీకాంత్ గౌడ్ సంగారెడ్డి జిల్లా వరల్డ్ కన్స్యూమర్స్ రైట్స్ సంస్థ వైస్ చైర్మన్ గా గొల్లగూడ శారద కి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇప్పటికే 4 రాష్ట్రాలలో ఈ సంస్థ కారకాల పాలు ప్రారంభించిందని, త్వరలోనే తక్షణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో సంస్థ కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు. వినియోగదారునికి అవగాహనతో పాటు బాధ్యతలు తెలియజేయడం ప్రధాన కర్తవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు అరుణ, ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, మా శెట్టి ప్రభాకర్, జ్ఞానేశ్వరి, నవీన్, రమేష్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన




మద్దూర్/మేజర్ న్యూస్ : ప్రధానోపాధ్యాయులు రాములపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వర్ మండలంలోని తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కంబలి రాములు పై జరిగిన దాడిని ఖండిస్తూ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులపై నిరంకుశ మైనటువంటి దాడి అని ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ వరదరాజు, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రబాను, పి ఆర్ టి యు టీఎస్ మండల అధ్యక్షుడు కే శ్రీనివాస్ రెడ్డి, టి పి టి ఎఫ్ మండల బాధ్యులు బి చంద్ర రెడ్డి, డిటిఎఫ్ మండల బాధ్యులు మల్లేశం, నరసింహులు, రఫత్, ఉపాధ్యాయులు సంపత్, శిరీష, కవిత, రవి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన
## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సంగాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న అందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోమవారం నాడు వారి కుటుంబానికి కలిసి ఓదార్చారు అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు మరియు తాజా మాజీ ఉప సర్పంచ్ నగేష్ గారి తండ్రి అకాల మరణాన్ని తెలుసుకుని కుటుంబ సభ్యులకు మానో ధైర్యాన్ని కోలిపోకుండా ధైర్యాన్నిచ్చి పరామర్శించారు ఈ యొక్క కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, సాయికుమార్ మరియు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విట్టల్, మరియు టిఆర్ఎస్ మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కోప్షన్ మెంబర్ మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాయికోడ్ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

## : రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : అభివృద్ధి నిరంతర ప్రక్రియ. అభివృద్ధి చేపట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులది. 6 గ్యారంటీల్లో భాగంగా జనవరి 26 నుండి నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కృషి. పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం. రాయికోడ్ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి. గత పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం నాడు రాయికోడ్ మండల కేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ నూతన ఆలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్, వైస్ చైర్మన్ గోవ్వ భీమన్న, సభ్యులు గా, పి బసవంతరావు, ఉప్పరి విటల్ బేకర్ కృష్ణవేణి బి నర్సయ్య జొన్నాడ దత్త రెడ్డి లు మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలందేళ చర్యలు చేపట్టిందన్నారు ఆరోగ్యంలో భాగంగా రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు ఈ నెల 26 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాలకతీతంగా ఇందిర మైండ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. రాయికోడ్ ఆలయ అభివృద్ధి కోసం గతంలో విశేష కృషి చేసినట్లు తెలిపారు ఆలయ అభివృద్ధి కోసం పాలకవర్గంతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయున్నట్లు మంత్రి తెలిపారు. రాయికోడు, కప్పాడ్ చౌరస్తా రోడ్డు 20 రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

రాయికోడ్ లో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటుకు కృషి చేయునట్లు మంత్రి తెలిపారులోని రెసిడెన్షియల్ పాఠశాల మోడల్ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయునట్లు మంత్రి తెలిపారు. తన కార్యకర్తలు సర్పంచ్లు, ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా ఎదగ డానికి అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, ప్రాంత అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేస్తే ప్రాంతం అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు రాయకోడ్ మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయునట్లు మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈయొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మండల ప్రత్యేక అధికారి జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో శివ రుద్రయ్య, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 56 దరఖాస్తులు

## - ప్రజల సమస్యలకు పరిష్కారం ప్రధాన లక్ష్యం: కలెక్టర్ క్రాంతి వల్లూరు

**- ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలి - గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి - లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 56 మంది తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి తో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలిక సాధికారత దిశగా జిల్లాను

## మొదటి స్థానంలో నిలపాలి: అదనపు కలెక్టర్




**- భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలి**

**- పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న బేటి బచావో బేటి పడావో పథకం ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి**



మెదక్ మేజర్ న్యూస్ : సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారిక కేంద్రం మరియు మిషన్ శక్తి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై సమన్వయ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, , అదనపు ఎస్పీ మహేందర్ ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖలతో సమన్వయ ఏర్పాటు చేసుకుని ఆడపిల్లల ఎదుగుదలకు సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో ఆడపిల్లలని స్ఫూర్తి పెంచడానికి గ్రామాల్లో తరచు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టపరమైన సంరక్షణ కల్పించి కృషి చేయాలి అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షణ పై ప్రజలకు వివరిస్తూ బాలిక సాధికారత దిశగా జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. బాలికల మెరుగైన రక్షణలో వారి విద్యను ప్రోత్సహించడంలో లింగ వివక్షతతో కూడిన సెక్స్ ఎంపిక పద్ధతులను నిరోధించడంలో గణనీయమైన కృషి చేసిందని చెప్పారు. బేటి బచావో బేటి పడావో పథకం 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడానికి కార్యచరణ ముమ్మరం చెయ్యాలి అన్నారు పాఠశాలల్లోని బాలికలకు ఆత్మస్థైర్యాన్ని కలిగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, సిడిపిఓ లు, సఖి మహిళా సాధికారత బృందాలు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ను తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, శ్రీ సిఐ రంగ కృష్ణ వేర-వేరుగా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గణేష్ రెడ్డి, సీఐ



కార్యాలయంలో సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారదిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**- గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ - గ్రామ/వార్డు సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ నగేష్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డీవోలు,, జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన ప్రక్రియ, గ్రామ/వార్డు సభల నిర్వహణపై (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు.
ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్లి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిర్వహిస్తోన్న క్షేత్రస్థాయి సర్వే పరిశీలనలో అలసత్వం వహించకుండా వేగవంతం చేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రచారాన్ని గావించి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొని, పరిశీలించడం జరుగుతుందని వివరించారుఅదే విధంగా గ్రామ సభలు/వార్డు సభల ద్వారా, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా, మీ-సేవా కేంద్రాల ద్వారా, ఎంపిడిఓ కార్యాలయంలో కూడా కొత్త రేషన్ కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పుల కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు.రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయాన్ని నిలువరించేలా స్థిరాస్తి వెంచర్లుగా మారిన భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు, వేడుకల మందిరాలు, కోళ్ళ ఫారాలు, పరిశ్రమలు, గనులు, ఇటుక బట్టీ భూములను ప్రత్యేక శ్రద్ధతో ఆచితూచి గుర్తించాలని, ఈ గుర్తింపు సర్వే తీరులో ఎంతమాత్రం అజాగ్రత్త ప్రదర్శించకుండా సమర్థవంతంగా పనిచేయాలని, ఒకవేళ అలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఉపాధి హామీ పథకంలో భాగంగా కనీసం ఇరవై రోజుల పాటు కూలి పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని, ప్రతి కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు.
గ్రామ/వార్డు సభల నిర్వహణకు బ్యానర్ లను సక్రమంగా ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ సభలకు హాజరయ్యే అధికారుల, ప్రజల సంతకాలను తీసుకోవాలని, లబ్ధిదారుల ముసాయిదా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్లో అన్ని మండలాల తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్స్ అన్ని మండలాల ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## 102. దరఖాస్తులు స్వీకరణ : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధికారులు కృషిచేసి అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 102 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి-38 , ఇందిరమ్మ ఇండ్లు-11, రుణమాఫీ-03 రేషన్ కార్డుల కొరకు-10, ఇతర సమస్యలు - 40 సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి సిఫారసు చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ గజ్వేల్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

**వేల గొంతులు లక్షల డప్పులు ప్రదర్శనకు తరలి రావాలి**

గజ్వేల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో ఫిబ్రవరి 07 న హైద్రాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో సోమవారం రోజు గజ్వేల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం గజ్వేల్ మండల ఉపాధ్యక్షుడు సంగపురం రవి మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం ద్రాతి కృష్ణ మాదిగ, జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, అసెంబ్లీ కన్వీనర్ శనిగారి రమేష్ మాదిగ తదితరులు పాల్గొని గజ్వేల్ పట్టణానికి సంబంధించిన నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన విజయవంతం చేయడానికి ఈ నెల 25 న సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే సన్నాహక సమావేశం సక్సెస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పాల్గొననున్నారని వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల అధ్యక్షుడు నత్తి నరేష్ మాదిగ,కుల పెద్దలు సంఘపురం ఎల్లయ్య,దయ్యాల యాదగిరి యువకులు విద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటిని శంకుస్థాపన

**: ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి**





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణ పరిధిలోని మండల కార్యాలయం వద్ద సోమవారం ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటిని శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి ఒక్కరికి ఇండ్లను అందించే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు మొదటగా స్థలం ఉన్న వారికి 5 లక్షలతో విడుతల వారీగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుంది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్, నర్సింలు, హనుమాండ్లు మరియు తహేర్ మండల అధ్యక్షులు, రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి అడ్వకేట్ సంగన్న మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లన్న స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థి ఆత్మహత్య



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసినట్లు ఎస్ఐ శివానందం తెలిపారు, వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా అల్వాల గ్రామానికి చెందిన కుటుంబం కొన్ని సంవత్సరాలుగా తూప్రాన్ పట్టణంలో నివాసం ఉంటున్నారు, బాలిక (15) తూప్రాన్ బాలికల ఉన్నంత పాఠశాలలో పదో తరగతి చదువుతుందని మంచిగా చదువుకోవాలని తండ్రి చెప్పడంతోని మనస్థాపం చెంది ఇంట్లో ఉ రేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివానంద తెలిపారు,

## నేటినుంచి తాళ్ళగడ్డ కబడ్డీ స్టేడియంలో శ్రీమడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు–సీమల ఆశోక్ పహిల్వాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరజక కులస్థుల కుల గురువు అయిన శ్రీ మడేల రాజస్వామి పేరిట ఈనెల 21వ తేదినుంచి 23వ తేదివరకు మడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను కార్వాన్ తాళ్ళగ డ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు సీమల ఆశోక్ పహిల్వాన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం కబడ్డీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆశోక్ పహిల్వాన్ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంలో కుస్తీ ఆటగాళ్లను మరింత ప్రోత్సహించేందుకే రెజ్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సోమవారం రోజున కుస్తీ పోటీల్లో పాల్గొనే ఆటగాళ్ళ పేర్లను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమడేల రాజస్వామి గొప్ప శివ భక్తుడని,ఆయనకు ఎంతో భక్తి ఉందని, ఆయన గురువు బసవేశ్వరుడని ఆయన చెప్పారు. ఆనాడు ఏల్లమ్మ అమ్మవారి బట్టలు ఉతికి బట్టల మూట కట్టుకుని వెళ్ళుతుండగా, ఓ వ్యక్తి అనుకోకుండా ఆ మార్గంలో బట్టలమూటమీద చెయ్యి పెట్టడంతో, ఒక్కసారిగా శ్రీమడేల రాజస్వామి ఉగ్రరూపం దాల్చి, అతని తల నరికివేశాడని, ఏనుగునుసైతం తమ కుల గురువు ధాటికి తట్టుకోలేక చనిపోయిందని,ఈవిషయం రాజు గారికి ప్రజలు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అందుకు రాజు వెంటనే మడేల రాజస్వామి గురువు అయిన బసవేశ్వరుడికి పిలిచి,అతని శిష్యుడి ఆరాచకాల గురించి, ఫిర్యాదు చేయడం జరిగిందని, మీ శిష్యుడివద్ద అంత గొప్ప మహిమ ఉంటే, చనిపోయిన వ్యక్తి,ఏనుగులను తిరిగి బతికించమని రాజు విన్నవించడం జరుగుతుందన్నారు. అందుకు గురువు ఆజ్ఞ మేరకు మడేల రాజస్వామి వెంటనే తనవద్దనుంచి విభూదిని వాటిమీద చల్లడంతో, ఒక్కసారిగా చనిపోయిన మనిషి, ఏనుగు తిరిగి బతకడంతో, ఒక్కసారిగా రాజు,ప్రజలుసైతం మడేల రాజస్వామిలోనున్న భక్తికి మెచ్చుకుంటారని ఆయన తెలిపారు. రెజ్లింగ్ క్రీడలో నిజాం సర్కార్ పాలనలో సీమల మైసయ్య సాలర్‌జంగ్ మ్యూజియంలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటిచెప్పారని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యాదయ్య, ఆ తర్వాత సీమల జ్ఞానేశ్వర్,సీమల ఆశోక్‌లుకూడా కుస్తీ పోటీల్లో పాల్గొని పలు గోల్డ్ మెడల్స్‌ను సాధించారని ఆయన తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంతో యువకులు ఉత్సాహంగా ముందుకు వచ్చారని,తమ ముఖ్య ఉద్దేశ్యం కార్వాన్ నియోజకవర్గంలో చాలా మంది యువకులు రెజ్లింగ్‌లో ఎంతో ప్రతిభ ఉన్నందున,వారిని మరింత ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ్ముడు ఏ.కొండల్‌రెడ్డి,సి.వెంకటేష్ పహిల్వాన్,సి, నర్సింగ్ పహిల్వాన్,సదా పహిల్వాన్,సీమల జ్ఞానేశ్వర్ పహిల్వాన్,కట్టా లింగం పహిల్వాన్,లేబర్ యూనియన్ నేత సీమల శంకర్ తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ కుస్తీ పోటీలను తిలకించేందుకు వచ్చే రెజ్లింగ్ క్రీడాకారులకు కబడ్డీ స్టేడియంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆశోక్ పహిల్వాన్ తెలిపారు.

## డాక్టర్ శశిధర్, డాక్టర్ బాల నరసింహా, డాక్టర్ వెంకటేశ్వర్లు క్యాలెండర్ ఆవిష్కరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ 2025ను కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఆనంద%శీ%, దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి నాయుడు, యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్, సెక్రెటరీ డాక్టర్ బి నరసింహ, ట్రెజరర్ శ్రీ. %ణ%.మక్ల, లేడీ సెక్రటరీ డాక్టర్ వెంకటలక్ష్మి, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యాదగిరి, డాక్టర్ గంగాధర్, రమాదేవి, డాక్టర్ యాదగిరి, పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో గ్రామ సభలు ఏర్పాటు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేయనున్న రైతు భరోసా పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయనున్నామని హయత్ నగర్ తాసిల్దార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఈనెల 21వ తేదీ నుంచి 22 వరకు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేడు డా॥ రాజాగారి ఆపాత మధురం (రెండవ సంపుటి) పుస్తకావిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: డా॥ రాజాగారి ఆపాత మధురం రెండవ సంపుటిని భవనం శ్రీనివాసరెడ్డి ఆడిటోరియం 8వ అంతస్తు, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట, హైదరాబాద్‌లో 21వ తేదీ మంగళవారం ఉదయం 9.31ని॥లకు డా॥ గురవారెడ్డి సభాధ్యక్షతన శాంతాబయోటిక్ వ్యవస్థాపకులు డా॥ వరప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. జె. మధుసూదన శర్మ కృతి స్వీకర్త, విశిష్ట అతిథులు ప్రముఖ సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి, ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్, ఆత్మీయ అతిథి డా॥ మృణాళిని ప్రముఖ రచయిత్రి, జొన్నలగడ్డ శ్రేష్ఠ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానంతో కార్యక్రమం జరగనుంది.

## ఎస్.కె.డినగర్ శ్రీ లక్ష్మీ నరసింహ్మా స్వామి దేవాలయంలో ఆలరించిన ప్రవచనా సప్తాహం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయ నగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం, తిరుమల తిరుపతి దేవస్థానం హింధూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త సారధ్యంలో ప్రవచన సప్తాహ మహోత్సవం ప్రారంభమయింది. సప్తాహ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పినాకపాణి శర్మ ప్రవచనంతో ప్రారంభమైన కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ సోమారెడ్డి, కార్యదర్శి జానకి రామారావు, జాయింట్ సెక్రటరీ రఘురాం లు హాజరై భక్తుల సమక్షంలో ప్రవచన కర్తను సన్మానించి తమ దేవాలయ ప్రాంగణంలో ప్రవచన కార్యక్రమం ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కొనసాగించాలని నిర్వాహకులను కోరారు. మురళి సహాయ సహకారాలతో ప్రవచన సప్తాహం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ధర్మాచార్య సుగ్గున శ్రీ రాములు ప్రవచన కర్తలతో సమన్వయం చేసి కార్యక్రమం ఏడు రోజులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రవచనా సప్తాహ కార్యక్రమాలలో భక్తులు, కాలనీల వాసులు పాల్గొని జయప్రదం చేయాలని దేవాలయం తరపున కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## వాటర్ ట్యాంక్, క్రీడాపరికరాల అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ లో ఉన్న ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 లీటర్ల సింటెక్స్ వాటర్ ట్యాంక్, క్యారం బోర్డ్, క్రికెట్ బ్యాట్, స్పోర్ట్స్ పరికరాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ నిర్వాహకులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన ఉదయ్ ఫౌండేషన్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా రెడ్డి, ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కిరణ్,శ్రీకాంత్,నరేందర్ మరయు బిజెపి నాయకులు శంకరయ్య,మునగాల హరీష్ రెడ్డి,నాంపల్లి రామేశ్వర్,యంజాల్ జగన్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్ కార్మికుల జీతాలు పెంచండి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్ విభాగంకు చెందిన ఎలక్ట్రీషిన్లకు జీవణ ప్రమాణాలకు తగినట్లుగా జీతాలు పెంచాలని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ -1 అధ్యక్షులు, సీనియర్ సిటజన్స్ ఫోరం నాయకులు చీమర్ల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తమ జీవన ప్రమాణాలకు తగినట్లుగా తమ జీతాలు పెంచాలని ప్రశాంత వాతావరణంలో దర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్మికుల ఆవేదనను ప్రభుత్వ ఉన్నతాధికారులు పట్టించుకోవాలన్నారు. తమ కష్టానికి తగినట్లుగా వేతనాలు పెంచాలని ధర్నా చేస్తున్నా కూడా ఏ ఒక్క అధికారి ఎవరికి పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల చీమర్ల విచారం వ్యక్తం చేశారు. కార్మికుల చేస్తున్న నిరసన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన వేతనాలు ఇచ్చి వారితో సరైన పని చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు సహృద్భావంతో ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చాలీ చాలనీ జీతాలతో కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్ కార్మికుల జీతాలు పెంచకుండా ఇన్నిరోజులుగా వారిని మానసికంగా హింసించడం ఏ మాత్రం తగిన విషయం కాదని, జిహెచ్ఎంసి సప్లై అన్నా నీకు నీ సేవలకు సలాం అన్న అంటు చాలా గొప్పగా మాట్లాడే పెద్దలు కార్మికులు కడుపు మాడ్డుకొని పని చేయాలంటే ఏ విధంగా తగునో ఆలోచించి ఉన్నతాధికారులు ఈ విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్టర్‌తో మాట్లాడి జీతాలు పెంచే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా చీమర్ల కృష్ణారెడ్డి ఉన్నతాధికారులను కోరారు.

## చెత్త రహిత డివిజన్‌గా బిఎన్‌రెడ్డినగర్

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే పేరుకుపోయి ఇబ్బందికరంగా ఉందని సమాచారం తెలుసుకున్న బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు సోమవారం కాలనీలలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, చెత్తచెదారాల మూలంగా ఉత్పన్నమయ్యే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమదం ఉందని క్రమం తప్పకుండా చెత్తను శుభ్రం చేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సానిటేషన్ సూపర్‌వైజర్ అజిమ్ ఉద్దిన్, జవాన్ యాదయ్య, ఎఫ్ఎ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రాగుల

### కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్ తో కలిసి వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన మంత్రి అధికారులతో చెప్పి తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అంబేద్కర్ కి అవమానం- ఎంపీ రఘునందన్ రావు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అంబేద్కర్ కి అవమానం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అంబేద్కర్ కి అవమానం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదని ఆరోపించారు. కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతిలు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు. 1950 లో నామినేటెడ్ ప్రధానిగా ఉన్నప్పుడే జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగానికి తూట్లు పొడిచారని ఆరోపించారు. రెండోసారి ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్నారు. గాంధీ, నెహ్రూ కుటుంబాల్లో ఐదు తరాలు రాజ్యాంగాన్ని అవమానించారని, తుంగలో తొక్కారన్నారు. ఆనాడు ప్రధాని మన్మోహన్ ని కాదని యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ నిర్ణయాలు తీసుకుని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని రక్షించండి అటూ రోడ్లపై తిరుగుతున్నారని, అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీకి పేదలు గుర్తుకు వస్తారన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న బీసీలను, పార్టీ అధ్యక్షులుగా ఉన్న దళితులను అవమానించింది కాంగ్రెస్ అని అన్నారు. పసుపు బోర్డు



తమ పోరాటం వల్లే వచ్చిందన్న ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఎంపీ సెటైర్లు వేశారు. కవిత జైల్లో ఉన్నప్పుడు ఆమె ఆరోగ్యం బాలేదని వార్తలు వచ్చాయని, చెల్లె ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుందని, మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుందని, ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు గుర్తుకు రాలేదని, ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. అధికారం పోయాక రైతులపై కేటీఆర్ కి ప్రేమ పెరిగి రైతు ధర్నాలు చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఆరు మోసాలుపైన, భారత్ సంవిధాన్ గౌరవ్ దివాస్ కార్యక్రమాన్ని వారం రోజులు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మందుల నాగరాజ్, కసిని వాసు ఆదిలి రవీందర్, ద్వారకా రవి, కొవ్వూరి సంగమేష్, కొండాపురం జగన్, డాక్టర్ రాజు గౌడ్, ప్రతాప్ రెడ్డి, దోమల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు సీఎం. రేవంత్ రెడ్డి గారికి అడుగుతునే ఉంటాం. నీకు కదుగుతునే ఉంటాం

### బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్



రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఎకరాకు కాంగ్రెస్ ప్రభుత్వం 17,500 బాకీ ఉన్నది. జనవరి 26 నుంచి కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వడంతో పాటు ఎకరాకు 15 వేలు రైతుబంధు ఇవ్వాలి. కాంగ్రెస్ అభయహస్తం తెలంగాణ ప్రజల పాలిట భస్మాసుర హస్తంలా మారిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాడువై పవన్ కుమార్. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ కూడా సరిగ్గా అమలుచేయకుండానే, అన్నీ చేశామని ఢిల్లీలో సీఎం. రేవంత్ రెడ్డి గప్పాలు కొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఎకరాకు 17500 రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉన్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలని నమ్మి ఓట్లేసిన ప్రజలు ఇప్పుడు సీఎం. రేవంత్ రెడ్డిని ఇష్టం వచ్చినట్టు తిడుతున్నరని పవన్ కుమార్ చెప్పారు. కేసీఆర్ గారు ఉన్నప్పుడు నాట్లప్పుడు పైసలు పడితే, ఇప్పుడు ఓట్లప్పుడు మాత్రమే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పైసలు ఇస్తుందన్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికలప్పుడు రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్న బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. పవన్ కుమార్ వెల్లడించారు. ఆ తరువాత నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. రైతుబంధు పది వేలు కాదు పదిహేను వేలు ఇస్తానని ఎన్నికల ప్రచారంలో హామి ఇచ్చిన సీఎం. రేవంత్ రెడ్డి. జనవరి 26 నుంచి 12 వేల రూపాయలు కాకుండా రైతుబంధు కింద 15 వేలు ఇవ్వాలని. బీఆర్ఎస్ యువనాయకుడు. పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఇంతేకాదు 22 లక్షల మంది కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వాలి. దాంతో పాటు వానకాలం నాటికి వేయాల్సిన రైతుబంధు పైసల్ని కూడా ప్రభుత్వం రైతులకు ఇవ్వాలన్నారు. అధికారంలోకి రాకముందు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న సీఎం. రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ పని చేయాలన్నారు పవన్ కుమార్. రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఎకరానికి 17500 రూపాయలను సీఎం. రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని పవన్ కుమార్ చెప్పారు. అన్న వస్త్రం కోసం పోతే ఉన్నవస్త్రం పోతుందన్న కేసీఆర్ గారి మాటలు ఇవాళ్ళ నిజం అయ్యాయన్న బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. పవన్ కుమార్, కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపో యారన్నారు. రాష్ట్రంలోని కోటి 60 లక్షల ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి నెలకు 2000 చొప్పున ఒక సంవత్సరంలో 30 వేల రూపాయలు బాకీ ఉన్నడని పవన్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక తెలంగాణలో దాదాపు 5 లక్షల పెళ్లిల్లు అయినయన్న పవన్ కుమార్, ఆ ఆడబిడ్డలకు ఇవ్వడానికి సీఎం. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకడం లేదా అని ప్రశ్నించారు. పెళ్లిళ్లు చేసుకున్న ఆ ఐదు లక్షల ఆడబిడ్డలకు సీఎం. రేవంత్ రెడ్డి తులం బంగారం అంటే దాదాపు 70 వేల రూపాయలు బాకీ ఉన్నడని బీఆర్ఎస్ యువనాయకుడు. పవన్ కుమార్ చెప్పారు. రైతు భరోసా ఇవ్వనం దుకు, రుణమాఫీ అని మోసం చేసినందుకు, 2500 అని ఆడబిడ్డలను మోసం చేసినందుకు, ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం. రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకునే వరకు బీఆర్ఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటామని. రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు, కర్చల్ దాడువై. పవన్ కుమార్ స్పష్టం చేశారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు డిబిఎఫ్ ధర్నా

- నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు. - తుర్క బంజెరు పల్లి వడ్డెరుల ప్లాట్ లకు పొజిషన్ చూపించాలి : డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

గజ్వేల్ మేజర్ న్యూస్ : మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఇందిరమ్మ అత్మీయ భరొసా పధకాన్ని వర్తింప చేయాలని ,నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఉపాధి హమి పధకం, అర్ అండ్ ప్యాకెజిని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చెస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో సోమవారంనాడు సిద్దిపేట జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వాసితులు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎఓ కు వినతిపత్రం సమర్పించి చర్చించారు.. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు గత నాలుగు సంవత్సరాలు గా ఉపాధి హమి పనులు కల్పించకుండా ఉపాధి హమి చట్టాన్ని ఉల్లంఘించారన్నారు.ఉపాధి హమి పనులు కల్పించక పొవడం వల్ల ప్రస్తుతం ప్రభుత్వం కూలీలకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పధాకానికి అర్హులు కాకుండా పొయారన్నారు.ఇటివల మున్సిపాలిటీ లలో కలిపిన గ్రామాలకు ప్రత్యేక పరిస్థితులలో అమలు చెస్తున్నట్లే మల్లన్న సాగర్,రంగనాయక్ సాగర్,కొండపొచమ్మ సాగర్ తదితర ప్రాజెక్టుల భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పధకాన్ని అమలు చేయాలన్నారు.ప్రభుత్వమే భూమిని స్వాధీనం చెసుకున్నందున నిర్వాసితులు భూమి లేని కూలీలుగా మారారన్నారు. భూ సేకరణ చట్టం 2013 చట్టం ప్రకారం అర్ అండ్ అర్ ప్యాకెజిని వేముల ఘాట్ పరిధిలో ని తుర్క బంజెరెపల్లి కి చెందిన 44 మంది వడ్డెర కులస్తులకు ప్లాట్ లను రిజిస్ట్రెషన్ చెసి మూడు సంవత్సరాలు దాటిన నేటికి పొజిషన్ చూపించలేదన్నారు. 16




వందల మంది మల్లన్న సాగర్ నిర్వాసితులకు ప్లాట్ లను చూపించలేదన్నారు.దాదాపు600 మందికి అర్ అండ్ ప్యాకేజీ అమలు చెయలేదన్నారు.దాదాపు 800 మంది ఒంటరి మహిళలకు అర్ అండ్ అర్ ప్యాకెజి అమలు చేయకుండా గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 400 ఎకరాలకు నష్టపరిహారం నేటికి అందించలేదన్నారు.. ఒంటరి మహిళలకు, 18 సంవత్సరాలు నిండిన కొంత మంది వయోజనులకు సైతం అర్ అండ్ అర్ ప్యాకెజిని అమలుచేయలేదన్నారు. జాబ్ కార్డు లు మా వద్ద మా పనులు ఎక్కడ...పనులు కల్పించాలని,ఇందిరమ్మ అమృత భరోసా పధకం కింద నిర్వాసితులకు 12 వేల ఆర్ధిక సహాయం అందించాలని,అర్ అండ్ ప్యాకెజి అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ ధర్నా లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ,హైకొర్టు న్యాయవాది దివాకర్ నిర్వాసితులు నర్సింలు,కనకయ్య,రుక్కయ్య,నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలలో పాల్గొన్న

### మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి




రామాయంపేట మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంతా రెడ్డి తిరుపతిరెడ్డి..... నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిమ్మనమైన రాజు కుమారుడు సురేష్ (27)నార్సింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,హాజరై పార్థివ దేహానికి నివాళులర్పించి కన్నీటి పర్యంతమయ్యారు. అంత్యక్రియలకు 10వేల రూపాయలను అందించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి, హాజరై పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియలకు 10 వేల రూపాయలను అందించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం చల్మెడ గ్రామానికి చెందిన బాజా దుర్గయ్య, అనారోగ్యంతో మరణించగా కంతారెడ్డి తిరుపతిరెడ్డి, హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ నరసవ్వ,మాజీ ఉపసర్పంచ్ మల్లేశం,మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి,చింతల స్వామి,బిజ్జా సంపత్,కిష్టారెడ్డి,సంగు స్వామి,రెడ్డిశెట్టి రవీందర్,నాగరాజు,మావురం రాజు,శ్రీనివాస్ గౌడ్,నరేందర్, నగేష్, బజార్ స్వామి గౌడ్,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కళా మండలి అధ్యక్షులు యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కొమ్మాట అమర్,ఉపాధ్యక్షులుగా శివ నూరి రాముమాదిగ,కొమ్మాట రాజు మాదిగ, కోశాధికారిగా కొమ్ము ప్రవీణ్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా పాపిరాజు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7వ తేదీన హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్పంతోని గ్రామస్థాయి నుండి నిర్మాణం చేయడంతో పాటు మాదిగలను అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలించేందుకు ఎమ్మార్పీఎస్ నాయకత్వం కృషి చేస్తుందన్నారు. నిజాంపేటలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఏబిసిడి వర్గీకరణను అన్ని రాష్ట్రాల కన్నా ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు.ఈ ఉద్యమంలో ఎలాంటి పొరపాట్లు జరిగిన రేవంత్ రెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఉషన్న మురళి మాదిగ, చెట్లపల్లి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ నిజాంపేట సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్, శివనూర్ రామస్వామి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.